నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు 05

అధికారుల సమన్వయంతో ప్రజావాణి దరఖాస్తులు

## త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్28,సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా



అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు మండలంలోని ఓత్కులపల్లి గ్రామ రైతులు ఆస్నాద్ శివారులో గల 55 ఎకరాల భూమికి సంబంధించి విరాసత్ పట్టా అమలు చేయాల్సిందిగా దరఖాస్తు చేసినారు. కన్నెపల్లి మండలంలోని కొండగొర్ల సత్తన్న తనకు ముత్తాపూర్ శివారులో కొంత భూమి ఉందని దానికి పట్టా ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసినారు. మంచిర్యాల మండల కేంద్రంలోని నంద్యాల చంద్రమౌళి రెడ్డి మంచిర్యాల సబ్ రిజిస్ట్రేషన్, రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ వసూళ్లు, చట్ట వ్యతిరేక రిజిస్టార్ విధివిధానాలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు అందజేశారు. నర్సాపూర్ మండల కేంద్రంలోని పల్లె లావణ్య ఎం.సీ.ఏ. నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని జిల్లాలోని ఏదైనా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుని ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల కేంద్రంలోని సబ్బని శ్రీహిత, మందమర్రి పట్టణంలోని పాలేవార్ శ్రీకర్ లు తాము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసామని కలెక్టరేట్లోని ఏదైనా శాఖలో ఉద్యోగం ఇప్పించవలసిందిగా వేరువేరుగా దరఖాస్తు చేసుకున్నారు. మందమర్రి మండలంలోని కొత్త తిమ్మాపూర్ గ్రామస్తులు వారి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకొని అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేసుకొనుటకు అనుమతి ఇవ్వాల్సిందిగా దరఖాస్తు సమర్పించారు. చెన్నూరు మండలంలోని బాపూరావు పేట సర్వే నెంబర్ 8 లోని రాజన్న కాలనీలో నివాసం ఉంటున్న పేదలు తమకు కనీస సౌకర్యాలు అయిన మంచినీరు, కరెంటు ఇప్పించ వలసిందిగా అర్జీ పెట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

భూభారతి నూతన చట్టంపై

## ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలి




**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి ( దహేగాం) ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025లో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని దహేగాం మండల కేంద్రంలో గల రైతు వేదికలో భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ను ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రైతులకు భూమి ఎంతో ముఖ్యమని, రైతు కుటుంబం భూమిపై ఆధారపడి జీవిస్తుందని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూభారతి చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలో అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలను జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని, రికార్డులను తప్పులు ఉంటే సరి చేయడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా భూభారతిలో అప్పీలు



వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారులు వస్తారని, ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు ద్వారా గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ చట్టం రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 18 రాష్ట్రాలలోని చట్టాలను అధ్యయనం చేసిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని తెలిపారు. పార్ట్ బి లో పెండింగ్ లోని భూమికి పరిష్కారం జరుగుతుందని, ధరణి పోర్టల్ లో ఎటువంటి వాటికి అవకాశం లేదని, అందుకే రైతుల సంక్షేమం దిశగా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మనోహర్, తహసిల్దార్ కవిత, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు

## వెంటనే పరిష్కరించండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను నివేదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించి వివరాలను రిమార్కుల విభాగంలో స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుదారులకు పరిష్కారం గురించి సమాచారం అందించాలన్నారు.అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సహాయార్థం ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి ఫోన్ కాల్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి తక్షణమే పరిష్కారం చేపట్టాలని సూచించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి, సమస్య నమోదుకు సంబంధించిన రసీదులను దరఖాస్తుదారులకు పంపించారు. ప్రజలు ఇంటినుంచే 91005 77132 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేసి, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా 5 ఇసుక రీచుల

## మంజూరు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు నూతనంగా 5 ఇసుకరీచులను



మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

( మిగితా..2లో )

## బాధితుల ఫిర్యాదులను స్వీకరించి, అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్,ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్ :**



ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరియు సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా విని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అందిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై

# ప్రత్యేక చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వరరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కౌటాల మండలం సాండ్ గాం గ్రామానికి చెందిన పూలి బాపు తనకు 58 సంవత్సరాల వయసు నిండినందున వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం రవిచంద్ర



కాలనీకి చెందిన పర్చకి శారద తాను ఎం. బి. ఎ. చదివి వాహన ప్రమాదంలో గాయాలపాలై ఇంటి వద్దనే ఉంటున్నందున జిల్లా కేంద్రంలోని ఏదైనా కార్యాలయంలో ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం రాస్ పెళ్ గ్రామానికి చెందిన కోటేష్ తాను తెలంగాణ మైనారిటీ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగానికి ఒప్పంద పద్ధతిన దరఖాస్తు చేసుకున్నానని, మెరిట్ లో ఉన్న ఉద్యోగం రాలేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గ్రామానికి చెందిన వగాడే సుమన్ బాయి తనకు 70 సంవత్సరాల వయసు నిండినందున వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం సాండ్ గ్రామానికి చెందిన మెంగ్రె మీరాబాయి తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన కుంరం లచ్చు తనకు గ్రామ శివారులో ఉన్న పట్టా భూమిని ఆన్లైన్ లో ఎక్కించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన రాచకొండ అశోక్ తమ తండ్రి పేరిట గల భూమిని కౌటాల మినీ స్టేడియం కొరకు తీసుకున్నారని, ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని, ఈ విషయంపై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

ఆర్ఓఆర్ చట్టం పై ప్రతి రైతు

# అవగాహన కలిగి ఉండాలి

## ,,,,జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ఏప్రిల్ 28,సూర్య మేజర్ న్యూస్**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 లో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని సోమవారం జిల్లాలోని రూరల్ యాపల్ గూడలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి జయ జయ హే గీతంతో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు అరిగేల కిష్టయ్య, , మామిడ్ల భూమయ్య, అనుముల సాగర్, బండి దత్తాత్రేయ , తదితరులు యాపల్ గూడలో ఉన్న సమస్యలు పార్డ్ బి, సాదా బైనామా తదితర సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా వారి సమస్యలకు భూ భారతి చట్టంలో పరిష్కారించుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టంను అమలు చేయడం జరిగిందనీ అన్నారు. రైతులకు భూమి ఎంతో ముఖ్యమని, రైతు కుటుంబం భూమిపై ఆధారపడి జీవిస్తుందని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి భూ





సమస్యలు లేకుండా భూభారతి చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలో అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలను జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని, రికార్డులను తప్పులు ఉంటే సరి చేయడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా భూభారతిలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే సంభందిత అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూమి మార్పిడిలో వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారులు వస్తారని, ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు ద్వారా గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ చట్టం రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను అధ్యయనం చేసి, ఈ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని తెలిపారు. పార్ట్ బిలో పెండింగ్ లోని భూమికి పరిష్కారం జరుగుతుందని, ధరణి పోర్టల్‌లో ఎటువంటి వాటికి అవకాశం లేదని, అందుకే రైతుల సంక్షేమం దిశగా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఏడిఓ. వినోద్ కుమార్, తహసీల్దార్, ఎంపిడిఓ, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని టాస్క్ సీఈఓ శ్రీకాంత్ స్నేహ, స్టేట్ కోఆర్డినేటర్ సవీన్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ లతో కలిసి ప్రారంభించి, 30 రోజులపాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యం అందించడం జరుగుతుందని తద్వారా వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం



జరుగుతుందని తెలిపారు. శిక్షణ మొదటి విడతలో భాగంగా 40 మంది నిరుద్యోగ యువత ఎంపిక కాబడినారు, శిక్షణలో భాగంగా సి, సిం౦, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ&ఆర్), ఇంటర్వ్యూ



నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణానంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా 5 ఇసుకరీచుల మంజూరు
## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ముల్కల్ల ఇసుకరీచ్, వేంపల్లి ఇసుక రీచ్-1,వేంపల్లి ఇసుక రీచ్-2, తాళ్లపల్లి ఇసుకరీచ్, ఇందారం ఇసుకరీచ్ లను ప్రారంభించడం జరుగుతుందని, ఇట్టి ఇసుక రీచ్ ల రోడ్డు మరియు ర్యాంపు వర్క్స్ నిర్వహణ సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ మరియు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్స్ అండ్ జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాపల్ ప్రాంతంలో ప్రమాదాలు నివారించాలని కలెక్టర్ కు వినతి

**మందమర్రి, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి యాపల్ ఏరియాలోని జాతీయ రహదారి 363 రోడ్డును యాక్సిడెంట్ జోన్ గా ప్రకటించి యాపల్ ప్రాంత ప్రజలను రోడ్డు



ప్రమాదాల బారిన పడకుండా వెంటనే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ప్రాంత వాసులు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో యాపల్ ప్రాంత వాసులు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ యాపల్ ప్రాంతంలోని ఐదు వార్డుల్లో సుమారు పది వేల జనాభా నివసిస్తున్నారని, యాపల్ ప్రాంతం నుండి బెల్లంపల్లి, మంచిర్యాలకు నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తున్నారని, బెల్లంపల్లి వైపు వెళ్లే వారు బస్ ఎక్కాలంటే 363 జాతీయ రహదారి దాటాల్సిందేనని, ఈ రోడ్డు దాటే క్రమంలో ఇప్పటి వరకు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల నివారణ కోసం జిల్లాలోని ఎన్.హెచ్.పి.డి. ని కలిసి గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు 4 సార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాతీయ రహదారి రోడ్డు దాటేందుకు అనువుగా ఫ్లై ఓవర్ నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎండి అబ్బాస్, ఎ సాంబమూర్తి, వి నర్సయ్య, ఎస్ సంతోష్, బివి రాజిరెడ్డి, జి రవివర్మ, ఎండి కరీం పాషా, ఎన్ శ్రీధర్, కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన మాలి కులస్తులు

**కాగజ్నగర్,ఏప్రిల్ 28,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గుంపుల విజయ్‌ని సోమవారం మాలిసంక్షేమ సంఘం రాష్ట్ర ,జిల్లా , మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌటాల మండల పరిధిలోని ప్రజలు యువకులు శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు ,మాలి సంఘం నాయకులు పూలే సేవ సమితి సభ్యులు సెండే ముక్తేశ్వర్, మోర్లే పాండురంగ్, గుర్లే శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ లు రమేష్, జ్యోతి రావు, బాపురావు ,రాము, నాందేవు ,భీంరావు, శంకర్ ,సంతోష్, వెంకటి ,మాలి కులస్తులు యువజన విభాగం సభ్యులు పూలే సేవ సమితి సభ్యులు తది తరులు పాల్గొన్నారు.



## ఏ.ఎన్.ఎం ఉద్యోగాలు సాధించిన గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**భైంసా రూరల్,ఏప్రిల్ 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు పల్సి శారద(రాంనగర్,నిర్మల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య




కేంద్రంలో),జువేకర్ శ్రీదేవి(భైంసా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో) నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాంలో ఏఎన్ఎం ఉద్యోగాలు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని కళాశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తాము పదవ తరగతి పూర్తి కాగానే గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం.పి.హెచ్.డబ్ల్యు(ఫిమేల్) కోర్సును పూర్తిచేసుకుని,కోర్సుతో పాటు కళాశాల యాజమాన్యం కల్పించిన వైద్య శిక్షణ తాము ఉద్యోగాలు సాధించడానికి ఎంతగానో దోహద పడిందని తెలిపారు. అంతేకాకుండా తమ ఉద్యోగ సాధనలో సహకరించిన తల్లిదండ్రులకు,కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సుల ద్వారానే స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఏఎన్ఎం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి ముష్కం ప్రసన్న రాణి మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,అధ్యాపకులు సంతోష్, తదితరులు ఉన్నారు.

## కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన లింగాపూర్ విద్యార్థులు

**కడెం,ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్ :**




హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన ఐ రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇండోనేపాల్ కరాటే టోర్నమెంట్‌లో కడెం మండలం లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎం సాహితీ, కాసుల రక్షితలు పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బాలబాలికలకు ఆత్మ రక్షణ చాలా అవసరం అని, ఆకతాయిల ఆగడాలు, వేధింపులు, అత్యాచారాల నుంచి తమని తాము రక్షించుకోవాలంటే ఆత్మరక్షణ విద్య తప్పనిసరి అని అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## నూతన సిఎస్ ను కలిసిన పాయల్ శంకర్

**ఆదిలాబాద్ ఏప్రిల్ 28,సూర్య మేజర్ న్యూస్**

కొత్తగా నియమితులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుని హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆదిలాబాద్ కలెక్టర్‌గా పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. వరదల సమయంలో ద్విచక్రవాహనంపై తిరిగి జిల్లా ప్రజల్లో ఎంతో ధైర్యం నింపారని ఎమ్మెల్యే పాత రోజులను గుర్తు చేశారు. తాను సర్పంచ్‌గా ఉన్నపుడు కలెక్టర్‌గా పనిచేసిన రామకృష్ణరావు సేవలను కొనియాడారు. జిల్లాలో పనిచేసిన వ్యక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. వీరితోపాటు ముస్తాపూర్ అశోక్ ఉన్నారు.



## దహిగూడ పంప్ హౌస్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ఏప్రిల్ 28,సూర్య మేజర్ న్యూస్**



ఫిప్పల్ దరి గ్రామ పంచాయితీ పరిధిలోని దహిగూడ పంప్ హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు సరఫరా అవుతున్నాయా, మోటార్లు సరిగా పనిచేస్తున్నాయా అని తెలుసుకున్నారు ఈ సందర్భంగా దహిగూడ పంప్ హౌస్ నుండి హత్తి గుట్ట, తిప్ప,లోహారా,ఖండాల, ఖానాపూర్, చిచ్ ధరీ , అల్లికోరి గ్రామాలకు నీటి సరఫరా జరుగుతున్నదని, వేసవి దృష్ట్యా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోతే ప్రత్యామ్నాయంగా రెండు బోర్ వెల్స్ మంజూరు చేస్తే మిషన్ భగీరత నీళ్లు రానప్పుడు ప్రత్యామ్నాయం గా నీటి ఇబ్బంది ఉండదని ఎంపిడిఓ కలెక్టర్ కు విన్నవించారు. పంచాయితీ ద్వారా గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని అన్నారు. యశ్వంత్ గూడ, రాజుగూడ, లోహరా బోర్ వెల్ ఏర్పాటు చేయుటకు మంజూరు చేయాలని తెలపగా జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తామని తెలిపారు.

అనంతరం పంప్ హౌస్ లో ఏర్పాటు చేసిన రిజిష్టర్ లో వాటర్ కు సంబంధించిన వివరాల నమోదును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంపిడిఓ నాగేశ్వర్ రావు, మిషన్ భగీరథ ఆదిత్య, ఖండాల పంచాయితి సెక్రటరీ అనిల్, తదితరులు ఉన్నారు.

## రైతుకు ఆర్థిక భరోసా వరి ధాన్యం కొనుగోలు - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,28ఏప్రల్,సూర్య మేజర్ న్యూస్**



రైతుకు ఆర్థిక భరోసా వరి ధాన్యం కొనుగోలు అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు నేటికీ 332 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 85 కేంద్రాల ద్వారా 17019 టన్నుల ధాన్యం 2038 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 97 లక్షల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్లు, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్లు తదితర వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు.

**కాగజ్నగర్, ఏప్రిల్ 28, సూర్య రూరల్ న్యూస్**

మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్ల రద్దు కోసం మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్న సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు. రాములు. సోమవారం కాగజ్ నగర్ పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాల సమావేశం కృష్ణమాచారి అధ్యక్షతన పట్టణంలోని రిటైర్మెంట్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన




సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మాట్లాడుతూ మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో నాడు 18 గంటల పని విధానం నుండి 8 గంటలకు కార్మికులు పోరాడి సాధించుకున్న చరిత్ర వున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ మరోవైపు ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై మోయలేని భారాలు వేస్తుంది అని బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నదని, విమర్శించారు. కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తీసుకొచ్చి కార్మికులను ఆధునిక బానిసత్వంలోకి నెట్టే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక హక్కుల సంక్షేమాన్ని విస్మరించి 2025-26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని నేటికి 16 లక్షల 35 వేల కోట్లు రాయితీలు ఇచ్చారని,సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని విమర్శించారు. ఉపాధి, నిరుద్యోగము, అధిక ధరలు,ఆకలి అసమానులతో,ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు, కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలియజేశారు. కొమురం భీమ్ జిల్లాలోసంఘటిత ,అసంఘటిత,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు,ఉద్యోగులందరూ మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఈ సదస్సులో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ జిల్లా నాయకులు గౌస్.సంజీవ్. మాట్ల రాజు.సమ్మయ్య. మురళి.నగేష్.తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 23,000గా నిర్ణయించాలి

### - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కు వినతి పత్రం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు గౌరవ హైకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 23,275/- రూపాయలు




గా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూ-సి ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లకు హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి సభ్యులు ఎండి యూసుఫ్ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీలు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని వారికి నేటికీ కనీస వేతనాలు అందడం లేదన్నారు. గడచిన 10 సంవత్సరాలలో ఒక్కసారి కూడా కనీస వేతనాలు పెరుగక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కనీస వేతన సలహా మండలి ద్వారా గౌరవ హైకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం అన్ స్కిల్డ్ కార్మికులకు 23,275/- రూపాయలుగా, సెమిస్కిల్డ్ కార్మికులకు 27,934/-, స్కిల్డ్ కార్మికులకు 31,564/- రూపాయలుగా హైలీ స్కిల్డ్ కార్మికులకు 35,664/- రూపాయలుగా నిర్ణయించి సింగరేణిలో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, చట్టబద్ధంగా కాంట్రాక్టు కార్మికులకు రావలసిన లీవులు, సిక్కులు, పెయిడ్ హాలిడేస్ తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్మికుల పర్వదినమైన మేడే సందర్భంగా మే 1 తేది నాటికి కనీస వేతనాలు పై విధంగా నిర్ణయించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ మేడే కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్,యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టోఫర్, కార్యవర్గ సభ్యులు దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**లోకేశ్వరం,ఏప్రిల్ 28,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం మన్మధ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2008-2009వ బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను ఒకరినొకరు తలుచుకున్నారు. అనంతరం17 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులను నేర్పిన గురువులకు ఘనంగా సన్మానించారు.



## ప్రభుత్వం ద్వారా అందుబాటులోకి వచ్చిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్28,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ద్వారా అందుబాటులోకి వచ్చిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.విద్యను ఆపేసిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు.అభ్యాసకులు సౌకర్యవంతంగా ఆన్లైన్ పరీక్షల కోసం నమోదు చేసుకోవచ్చని,విద్యార్థులు ఇంగ్లీష్ తెలుగు ఉర్దూ



లేదా హిందీ భాషని ఎంచుకోవచ్చని తెలిపారు.ఓపెన్ స్కూల్ సొసైటీ కార్యక్రమంలో ధ్రువీకరణ కోసం ఏదైనా గుర్తింపు కార్డు బర్త్ సర్టిఫికేట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో,అడ్రస్ ప్రూఫ్ఉండాలని.మాధ్యమిక పాఠశాల సర్టిఫికెట్ కొరకు 14 సంవత్సరాల వయసు పైబడి ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని,ఇంటర్మీడియట్ కోర్స్ కొరకు 15 సంవత్సరాల వయసు పైబడి ఉన్నవారు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.ఉల్లాస్- నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతోపాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, ఇతర సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ పథకం లో భాగంగా అభ్యాసకులను, స్వచ్ఛంద బోధకులను ఆన్లైన్ వెబ్సైట్ https://ullas.education.gov.in/nilp/register ద్వారా ఎవరికి వారు నమోదు చేసుకునే సదుపాయం కలదని, ఉల్లాస్ పోర్టల్లో,మొబైల్ యాప్లో నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా పరిజ్ఞానం,కీలకమైన జీవన నైపుణ్యాలను నేర్చుకొనుటకు కావలసిన బోధనా సామాగ్రి అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఉల్లాస్కి సంబంధించిన తరగతి గదులు సామాజిక చైతన్య కేంద్రాలైన ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ భవనాలు,అంగన్వాడీ కేంద్రాలు, లైబ్రరీల వంటి వాటిలో నిర్వహించడం జరుగుతుందని, బోధన సామగ్రి ప్రాంతీయ భాషలో వయోజన విద్యాశాఖ వారిచే రూపొందించబడిందని ఇవి అభ్యాసకులు మాతృభాషలో నేర్చుకోవడానికి వీలుగా ఉన్నాయని తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత అభ్యసనానంతరం వారి సామర్థ్యాన్ని ధ్రువీకరించే పరీక్ష, పరీక్ష అనంతరం సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మై ఆటో ఈస్ సేఫ్ పైన అవగాహన

**బేల, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని వారసంతలో సోమవారం జైనథ్ సీఐ డి.సాయినాథ్ మండల ఆటో డ్రైవర్లకు మై ఆటో ఈస్ సేఫ్ పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ సాయినాథ్ మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణం భద్రత కోసమే 'మై ఆటో ఈజ్? సేఫ్'కార్యక్రమం అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 50 ఆటోలకు క్యూ ఆర్ కోడ్ తో అనుసంధానం చేస్తున్నామన్నారు.ఆటోలో ప్రయాణించే వారికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పూర్తి వివరాలు తెలుస్తాయని, దాంతో తాము సురక్షితంగా ప్రయాణం చేస్తున్నామని ధీమా కలుగుతుందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో మండలంలో ప్రతి ఆటోకు ఈ క్యూఆర్ కోడ్ అనుసంధానం చేస్తామని తెలిపారు.ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తించినా, దురుసుగా మాట్లాడినా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఎమర్జెన్సీ కాల్ చేయడమే కాక డ్రైవర్ పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.ఆటో డ్రైవర్లు అందరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్సై దివ్యభారతి, ఏఎస్ఐ జీవన్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో మామిడి మార్కెట్ యార్డ్ ప్రారంభం

### - మామిడి రైతులు బెల్లంపల్లిలోనే క్రయ విక్రయాలు చేయాలి - ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.

**బెల్లంపల్లి, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మాంగో మార్కెట్ యార్డును, మామిడి కాయల కొనుగోళ్లను ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన మామిడి రైతులు బెల్లంపల్లి మామిడి మార్కెట్ లోనే మామిడి పండ్లు అమ్ముకోవాలన్నారు. ఇక్కడ ఇద్దరు అడ్తీదారులు ఫ్రుటిక్స్ కంపెనీ అంకూర్కు, నెన్నెల మండలానికి చెందిన రైతు మండే నర్సయ్య లకు లైసెన్సులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇక్కడ మామిడి పండ్ల తోపాటు ఇతర అన్నిరకాల పండ్ల సాగు కోసం రైతులను ప్రోత్సహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాటిని ఇక్కడ నిల్వ ఉంచేందుకు బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ లో కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి షాబుద్దీ న్ తగు ప్రతి పాదాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఎమ్మెల్యే సూసించారు.ఫ్రుటిక్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అంకూర్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో మామిడి మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు.ఇక్కడ అన్ని రకాల రోడ్డు రవాణా సౌకర్యాలు ఉన్నందున మామిడి పండ్ల



కొనుగోళ్లు పెద్ద మొత్తంలో జరిగే అవకాశాలున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కంపెనీ దేశవ్యాప్తంగా మామిడి,బత్తాయి,నారింజ,తదితర పండ్ల విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు.తమకు బెల్లంపల్లిలో అనువైన మామిడి మార్కెట్ అన్నారు. మామిడి పండ్లు తమ కంపెనీకి అమ్మిన రైతులకు ఏడు నిమిషాల్లో చెల్లింపులు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.కాగా ఎమ్మెల్యే మామిడి రైతు తరుపున కిలో మామిడి పండ్ల ధర రూ ,,50 లకు పాట పాడారు. వెంటనే కొనుగోలు దారులు ముందుకు వచ్చి మామిడి కొనుగోళ్ళు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి షాబుద్దీన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనిత లు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 18,500 ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయని వీటిలో ఎక్కువగా బెల్లంపల్లి నియోజకవర్గం లో ఉన్నాయన్నారు. ఈ ఏడాది దాదాపు 14,500 ఎకరాల్లో మామిడి పంట సాగు అయిందని మొత్తం మీద 40 నుంచి 50 శాతం మామిడి పంట రైతులకు చేతికి వచ్చిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా మామిడి పూతతో పాటు పిందెలు రాలిపోవడంతో ఈ ఏడాది 4 వేల ఎకరాల్లో పంట దిగుబడి తగ్గిపోయిందని తెలిపారు. మామిడి రకాలు బంగినపల్లి ,హిమాయత్,తోతపురి, దసేరి,చెక్కర కేళి,పెద్ద రసాలు,చిన్న రసాలు,మామిడి పండ్ల తోటలు విస్తరించి ఉన్నాయన్నారు. ఎకరానికి నాలుగు నుంచి ఐదు టన్నుల మామిడి పండ్లు దిగుబడి అయ్యే అవకాశాలున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా మామిడి రైతులు ఇప్పటి వరకు మహారాష్ట్ర లోని నాగ్ పూర్, చంద్రాపూర్ ప్రాంతాలకు మామిడి కాయలు అమ్ముకునేందుకు వెళ్లేవారని బెల్లంపల్లి లోనే మామిడి రావడంతో రైతులు రవాణాచా చార్జీలులు రూ,,40 నుంచి రూ,,50 వేలు ఒక్కొక్క రైతుకు ఆదా



అవుతాయన్నారు.బెల్లంపల్లి మ్యాంగో మార్కెట్ లో రైతులకు ఎలాంటి నష్టం ఉండదు అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరకల్పించడంతో పాటు వారికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ భాస్కర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్,మాజీ ఎంపీ టీసీ బొమ్మన హరీష్ గౌడ్ ,పీ ఏ సీసీ వైస్ ఛైర్మన్ కాంకటి శ్రీనివాస్, బెల్లంపల్లి హెచ్ ఈ వో అర్చన, కాంగ్రెస్ నాయకులు ముడి మడుగుల మహేందర్, నాతరి స్వామి లతోపాటు పెద్ద సంఖ్యలో మామిడి రైతులు పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యకు స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్**

మండలంలో కర్జవెల్లి గ్రామంలోని ఎస్టి కాలనీ బీమదేవర వద్ద గల చేతి బోర్ పంపును ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంగాని ఇస్తారి స్పందించి సమస్యను తెలుసుకొని పరిష్కరించారు. ఎస్టి కాలనీలో గల చేతి బోర్ పంపు వర్షాకాలంలో బాగానే పనిచేస్తుందని, ఎండాకాలం వచ్చిందంటే ఇలాగే




ఇబ్బంది పెడుతుందని, అలాగే ఎస్టి కాలనీలో గల చేతి బోరు పంపు క్రింది భాగంలో బండ రాయి పడి ఉండడంతో ఎక్కువ లోతు లేనందున మంచినీళ్లు తక్కువ వస్తున్నాయని అందుకొరకు ఒకసారి నీళ్లు అందరూ పట్టుకున్నాక నీళ్లయిపోతున్నాయని మరల తిరిగి నీళ్లు రావాలంటే సమయం పడుతున్నందున ఇలాంటి సమస్య వచ్చిందని కార్యదర్శి అన్నారు. ఎస్టి కాలనీలో ఇలాంటి నీళ్ల సమస్యలు ఉన్నందున మిషన్ భగీరథ నీళ్లను ప్రతిరోజు సరఫరా అయ్యేలా చేస్తున్నామని, మిషన్ భగీరథ నీళ్ల వల్ల ఎస్టీ కాలనీ వాసులకు మంచినీటి సమస్య తీరుతుందని అన్నారు. ఎస్టి కాలనీ వాసులకు మంచినీటి సౌకర్యం కొరకు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ను అత్యవసర నిమిత్తం అందుబాటులో ఉంచుతానని హామీ ఇచ్చారు. అలాగే పై అధికారులు చేతి పంపు కొరకు గ్రామ పంచాయతీకి డబ్బులు కేటాయిస్తే కొత్త చేతి బోర్ పంపు వేయిస్తామని ఎస్టి కాలనీలోని ఆదివాసులకు తెలియజేశారు. మంచినీటి సమస్యను తెలుసుకుని, వెంటనే స్పందించి, చేతి బోరు పంపును బాగు చేయించిన కార్యదర్శి కి ఎస్టి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సభ విజవంతానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

### - తలమడుగు బిఆర్ఎస్ నాయకులు జెమ్స్... ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**తలమడుగు ఏప్రిల్ 28 సూర్య మేజర్ న్యూస్:**

బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రథోత్సవ కార్యక్రమాన్ని పురస్కరిస్తున్నారు అని తెలియగానే ఎక్కడ సభ ఉన్న అక్కడికి పెద్ద మొత్తంలో రావడానికి బోథ్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అందరూ రెడీగా ఉండి సభ రోజు వేలాది సంఖ్యలో ప్రతి మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి ఆ రథోత్సవ సభను విజయవంతం చేయడం ఆనందంగా ఉందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండల నాయకులు జేమ్స్ అంటూ నాయకులను ఆకాశానికి ఎక్కించారు సమావేశం ఉందని చెప్పగానే వెంటనే వేలాది సంఖ్యలో మండల నుంచి ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో కార్యకర్తలను తీసుకువచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడంపై మండల నాయకులపై ఎమ్మెల్యే ప్రశంసలు కురిపించారు. ఎండనక తిండనక నీళ్ళనక కేవలం కేసీఆర్ సభ ఆయనను చూడాలి ఆయన మాటలు వినాలి అనే భావనతో ఎండన సైతం పిండి చేసి వచ్చిన కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులంతా ఒక్కటిగా కలిసికట్టుగా పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజలకు కావలసిన సదుపాయాలను చూస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్, వెంకటేష్, కేదారేశ్వర రెడ్డి, అబ్దుల్లా ,సునీత రెడ్డి, ప్రకాష్, అభిరామ్ రెడ్డి ,మహేష్, తిరుమల గౌడ్ ,సురేందర్ రెడ్డి, రవికాంత్, గజానంద్,అజయ్, పోచ్చన్న నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



# ఇంధన్ పల్లి అడవుల్లో ఆకట్టుకుంటున్న అభివృద్ధి పనులు

### - కలప స్మగ్లింగ్ కు పాల్పడితే సహించేది లేదు
### - ఎఫ్ ఆర్ వో కారం శ్రీనివాస్

**జన్నారం, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్ :**









కవ్వాల్ రిజర్వ్ ఫారెస్టులోని ఇంధన్ పల్లి రేంజ్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ కోసం రకరకాల చెక్ డ్యాములు, కుంటలు, చెరువులు నిర్మించి నీటిని నిలువ ఉండేటట్లు చర్యలు చేపట్టారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సోలార్ పంపులతో ఎప్పటికప్పుడు నీటిని నిలువ చేస్తున్నారు. వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పక్కాగా పనులు చేపట్టడంతో అటవీ ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అడవిలో పర్యటించడానికి చక్కటి రోడ్లు సైతం వేశారు. మైసమ్మ కుంట, గని శెట్టి కుంట, తదితర ప్రాంతాల్లో రకరకాల పక్షులు తెలతెలవారకముందే విచ్చలవిడిగా వాలుతుండడంతో పర్యటకులు చూసి తెగ నంబరవడిపోతున్నారు. అప్పుడప్పుడు అటవీ ఉన్నతాధికారులతో పాటు న్యాయమూర్తులు సైతం ఈ ప్రాంతంలో పర్యటించి తెగ నంబరవడిపోయిన సంఘటనలున్నాయి. ఈ రేంజ్ పరిధిలో ఎక్కడ చూసినా చక్కటి వాతావరణం విరాజిల్లుతోంది. కుంటలు, చెక్ డ్యాములలో అడవిదున్నలు, వైల్డ్ క్యాట్లు, జింకలు, దుప్పులు, ఎలుగుబంట్లు, నెమళ్ళు, అడవి పందులు, పక్షులతో కళకళలాడుతున్నాయి. అడవి అందాలను తిలకించడానికి ఎంతో మంది ప్రముఖులు పర్యటించిన సంఘటనలూ ఉన్నాయి. ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ రాత్రి పగలు అనే తేడా లేకుండా అడవిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ అభివృద్ధికి బాటలేస్తున్నారు. కలప అక్రమ రవాణా, ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ దిట్ట అని చెప్పక తప్పదు. దీనికి సిబ్బంది సహకారం ఎప్పటికప్పుడు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు.




ఈ విషయంలో ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాసును సూర్య మేజర్ న్యూస్ సంప్రదించగా పై అధికారులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సిబ్బందితో కలిసి పనిచేస్తున్నామని అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం పగడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. అడవిలో ఎలాంటి అలజడి ఏర్పడిన వెంటనే స్పందించడం జరుగుతుందని, దీనికి ప్రజల సహకారం సైతం తీసుకుంటూ స్మగ్లింగ్‌ను అరికడుతున్నామన్నారు.

## జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి గౌరవం
### - మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు అందుకున్న రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, క్రాంతి కుమార్

**మందమర్రి, ఏప్రిల్ 27, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు నిబద్ధతతో పని చేసినందుకు గాను జర్నలిజంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి లభించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారాల్లో ఒకటైన మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 ను అందిపుచ్చుకున్న మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు



అవార్డు వరించడంతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఆదివారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పిల్లి రవికిరణ్, మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ లకు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజనమ్మ వీరికి మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 ను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా వీరికి అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా అవార్డు పొందిన రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ ఈ గౌరవం మాకు మరింత బాధ్యతను పెంచిందని, సమస్యలపై పోరులో జర్నలిస్టులు పటిష్టంగా ఉంటేనే మిగతా వ్యవస్థలు స్పృహతో పని చేస్తాయని స్పష్టం చేశారు. బాహ్య ప్రపంచంలోని సమాచారాన్ని ఒడిసిపట్టి వార్తలతో సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులని అన్నారు. ప్రశ్నించే గొంతుకై, వాస్తవ పరిస్థితులను వెలికి తీసీ న్యాయంగా ప్రజలకు సమాచారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు వీరిని అభినందించారు.

## జాతీయస్థాయిలో ప్రఖ్యాతి సాధించిన వృద్ధ దంపతులు
### - నేషనల్ మాస్టర్స్ గేమ్స్ 2025 పరుగు పందెంలో ఖ్యాతి తీసుకువచ్చిన జిల్లా వాసులు- అభినందించిన జిల్లా ఏ.ఎస్.పి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో ఈ నెల 20 నుండి 26 వరకు జాతియ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మాస్టర్స్ గేమ్స్ 2025లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బూరుగుడా గ్రామానికి చెందిన వైరాగడే శకుంతల, వైరాగడే ఆనందరావు దంపతులు ఈ ఘనత సాధించారు.




వైరాగడే శకుంతల (కూలి) 50ం ఏజ్ గ్రూప్ మహిళా విభాగం 10 కి. మీ రన్నింగ్ లో జాతీయ స్థాయిలో లో మొదటి స్థానం, వైరాగడే ఆనందరావు (ఆటో డ్రైవర్ ) 55+ ఏజ్ గ్రూప్ పురుషుల విభాగం రేస్ వాక్‌లో జాతీయస్థాయిలో రెండవ స్థానం సాధించి ఆసిఫాబాద్ జిల్లాకి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చినందుకుగాను జిల్లా అదనపు ఎస్పీ ఆర్ ప్రభాకర్ రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో వారిని సత్కరించి ప్రశంసించారు. శకుంతల మరియు ఆనందరావులు వృద్ధాప్యంలో కూడా ఇంతటి ఘనత సాధించడం చాలా గొప్ప విషయమని, వారు ఎంతో మంది యువతకు ఆదర్శప్రాయమని అదనపు ఎస్పీ కొనియాడారు.

## విద్యార్థుల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థులకు సంబందించిన 4 వేల కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు వెంటనే విడుదల లేచేయాలని సీనియర్ సిటిజన్ల రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ముఖ్య మంత్రికి లేఖ వ్రాసి ఫ్యాక్షు ద్వారా పంపించారు,గత మూడేళ్లుగా ఫీజులు చెల్లించనందున మహాత్మాగాంధీ, శాతవాహన, తెలంగాణ, పాలమూరు వర్సిటీలలో పరీక్షలు వాయిదా వేశారు. తాజాగా కాకతీయ వర్సిటీలో ఈ నెల 28 నుండి డిగ్రీ పరీక్షలు జరగాల్సి ఉండగా రెండోసారి వాయిదా వేశారు దీనితో విద్యార్థులు విద్యాసంవత్సరం కోల్పోయే ప్రమాద ముందని మార్త సత్యనారాయణ అందోళన వ్యక్తం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుదృష్ట్యా వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండు చేశారు.

## రైతులు పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాలు వేసుకోవాలి

**గుడిహత్నూర్ ఏప్రిల్ 28 మేజర్ సూర్య న్యూస్:**

గుడిహ్నత్నూర్ మండలంలోని ప్రతి గ్రామంలో పశువులు ఉన్న రైతులందరూ గాలి కుంటూ వ్యాధి కార్యక్రమం ప్రతి గ్రామంలో నడుస్తుంది కనుక రైతులందరు ప్రతి పశువుకి టీకా ఇవ్వాలి అలాగే ఏదైనా శుభకార్యాలలో మిగిలిపోయిన వంటకాలను పశువులు తినకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలి అని లేదా రూమినల్ ఆసిడోసిస్ అనే వ్యాధి వచ్చి పొట్ట ఉబ్బి పశువులు చనిపోవటం జరుగుంతుంది. శుభకార్యాలు చేసే వారు మిగిలిన వంటలను దూరంగా లేదా భూమిలోపలి భాగంలో పడేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మండల పశువైద్యాధికారి డా.కే శ్రీకాంత్ సూచించారు.

## ఆటో బోల్తా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సారంగాపూర్,ఏప్రిల్ 29, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కౌట్ల (బి ) మందమిద గల మూలమలుపు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాపడడంతో కౌట్ల(బి) గ్రామానికి చెందిన తొండకూరి సాయన్న అనే వ్యక్తి మృతి చెందినట్లు సారంగాపూర్ మండల ఎస్సై సల్ల శ్రీకాంత్ తెలిపారు.ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో కౌట్ల (బి ) నుండి స్వర్ణ వెళుతుండగా మందమీద మూలమలుపు వద్ద ఈ ప్రమాదం జరిగినట్లుగా అయన తెలిపారు. మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడగా తలకు ఎడమవైపు భాగంలో తీవ్రమైన గాయం కావడంతో హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మరణించినట్లుగా వారు తెలిపారు.మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లుగా ఆయన తెలిపారు. మృతి చెందిన సాయన్నకు ఒక కూతురు కొడుకు ఉన్నట్లుగా వారు వెల్లడించారు.

## ఇందిరానగర్ లో 5 లక్షల రూపాయల సీసీ రోడ్ ప్రారంభం

**వాంకిడి ఏప్రిల్ 28,సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన రూ.5 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్‌ను కొమురంభీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు కొక్కిరలా విశ్వప్రసాద్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.స్థానిక నాయకులతో కలిసి గ్రామస్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ ,యువజన విభాగం అధ్యక్షుడు ప్రశాంత్, గ్రామ సెక్రటరీ శివకుమార్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు గణేష్, టౌన్ అధ్యక్షులు అనిల్,నాగభూషన్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన సి.ఎం.ఓ కార్పొరేట్

**మందమర్రి, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సి.ఎం.ఓ కార్పొరేట్ కిరణ్ రాజ్ కుమార్ సోమవారం మందమర్రి ఏరియాను సందర్శించారు. నూతనంగా సి.ఎం.ఓ కార్పొరేట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారి ఏరియాను సందర్శించిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ మొక్కను అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్ సురేష్ డీజీఎం (ఈ&ఎం) ఏరియా స్టోర్స్, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రవి, ఏరియా వర్క్ షాప్ డివై ఎస్ఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేకే 1 డిస్పెన్సరీలో పరికరాలు సమకూర్చండి
### - సిఎంఓ కార్పొరేట్ కు ఏఐటీయూసీ నాయకుల వినతి

**మందమర్రి, ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్.**

నూతనంగా సిఎంఓ కార్పొరేట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కిరణ్ రాజ్ కుమార్ మందమర్రి ఏరియాలోని కేకే 1 డిస్పెన్సరీనీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కేకే 1 డిస్పెన్సరీలో నెలకొన్న పలు సమస్యలను మందమరి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఎంఓ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఏరియాలోని కార్మికులు, వారి కుటుంబాల సౌకర్యార్థం ఏరియాలోని కేకే 1 డిస్పెన్సరీ లో ఫిజియోథెరపీ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని రకాల రక్త పరీక్షలు నమూనాల పరీక్షలు చేసేందుకు సంబంధించిన పరికరాలు హాస్పిటల్ లో సమకూర్చాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమరి బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు పి బాణయ్య, ఆంటోని దినేష్, బండారి రాజేశం, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, ప్రభాకర్ శర్మ, కలువల శ్రీనివాస్, ప్రేమ్ లాల్, బండి సదానందం తదితరులు పాల్గొన్నారు.